క్లుప్తంగా

పారిశుధ్య పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న డీఎల్‌పీవో సతీశ్‌కుమార్

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం సుందిళ్లలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేతో పాటు పారిశుధ్య పనులను మంగళవారం మంథని డీఎల్‌పీవో సతీశ్‌కుమార్ ఆకస్మికంగా పరిశీలించారు. ప్రతీరోజు ఉదయం నుంచి ఇళ్ల సర్వే చేయాలని, ఈనెల 30లోగా సర్వే పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యదర్శి రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా హోమం



కాల్వశ్రీరాంపూర్: మండలంలోని గంగారం గ్రామం గరుడ ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్ఠ ప్రథమ వార్షికోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. రుత్వికులు అంబరీశ్ శర్మ, సత్యనారాయణశర్మ, త్రిలోక్ శర్మ హోమ క్రతువు నిర్వహించారు. మాజీ సర్పంచ్ ఎంపీపీ ఈద రాజమ్మ సత్యనారాయణరెడ్డి, కమిటీ చైర్మన్ ఈర్ల ఓదెలు దంపతులు హోమంలో పాల్గొన్నారు. రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ కన్వీనర్ వేమారెడ్డి పాల్గొన్నారు.

మహా పడిపూజ



యైటింక్లయిన్‌కాలనీ: శ్రీఅయ్యప్ప స్వామి ఉత్తర నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని యైటింక్లయిన్‌కాలనీలోని అయ్యప్ప ఆలయంలో సోమవారం రాత్రి మహా పడిపూజ కనుల పండువగా నిర్వహించారు. శ్రీఅద్దెంకి సారంగాచారి గురుస్వామి ఆధ్వర్యంలో 18వ సారి మాలధరించి శబరిమలకు వెళ్తున్న సమోదర్ గురుస్వామి వారి కుటుంబ సభ్యులతో కలిసి మహా పడిపూజ వైభవంగా జరుపుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్, కండెం సురేశ్, స్టాలిన్‌గౌడ్, వీరారెడ్డి, రాయమల్లు, రాజయ్య, లింగమూర్తి, నాగరాజు, తంగళ్లపల్లి కొమురయ్య పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప శోభాయాత్ర



ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఫెర్టిలైజర్‌సిటీ టౌన్‌షిప్‌లోని అయ్యప్పస్వామి ఆలయం నుంచి శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. ఆలయంలో పల్లకి సేవ నిర్వహించి అనంతరం ఎల్కలపల్లి గేట్ పురవీధుల్లో నిర్వహించిన శోభాయాత్రలో అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

టీబీ రహిత సమాజం నిర్మిద్దాం



అవగాహన కల్పిస్తున్న అధికారులు

పెద్దపల్లిరూరల్: సమాజంలోని ప్రతీఒక్కరు తమవంతుగా టీబీరహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని టీబీ సీనియర్ చికిత్స పర్యవేక్షకులు తిరుపతి అన్నారు. పెద్దపల్లి మండలం నిట్టూరులో మంగళవారం రాగినేడు పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్రం అమలు చేస్తున్న నిక్షయ్ శిబిరం 100రోజుల పథకంలో భాగంగా గ్రామీణులకు పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. డీపీఎం ప్రభాకర్, ఎంఎల్‌హెచ్‌పీ సుష్మిత, ల్యాబ్ టెక్నీషియన్ అభిషేక్, నోడల్ ఆఫీసర్ లక్ష్మి, ఏఎన్‌ఎం తిరుమల, ఆశాలు రాజ్యలక్ష్మి, సునీత ఉన్నారు.

క్షీరాభిషేకం

పెద్దపల్లిరూరల్: తమ సమస్యలకు పరిష్కారం చూపుతామంటూ ప్రభుత్వం సానుకూల సంకేతాలివ్వడంపై సాంస్కృతికశాఖ కళాకారులు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్, ఎమ్మెల్యే విజయరమణారావు, చైర్మన్ వెన్నెలగద్దర్‌కు క్షీరాభిషేకం నిర్వహించారు. జిల్లాకు చెందిన నాయకులు శ్రీనివాస్, రమేశ్, రమణాచారి, సతీశ్, రవివర్మ, ఎల్లయ్య, సంపత్, సదయ్య, దేవ, పుష్పలత, శ్రావణి, రాణి, సునీత, గీత ఉన్నారు.



సుల్తానాబాద్: ఐపీఎస్ పాఠశాలలో..



జ్యోతినగర్: వేడుకల్లో విశ్వభారతి విద్యార్థులు



పెద్దపల్లిరూరల్: కాసులపల్లిలోని ట్రినిటి స్కూల్‌లో



గోదావరిఖనిటౌన్: చిన్నారుల ప్రదర్శనలు



సుల్తానాబాద్: అల్ఫోర్స్‌లో..



రామగుండం: కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ట్రినిటి సీబీఎస్‌ఈ పాఠశాలలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి పాల్గొన్నారు. పెద్దపల్లి మండలం కాసులపల్లి ట్రినిటి ఉన్నత పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. పెద్దపల్లి మండలం హన్మంతునిపేటలో సామాజిక కార్యకర్త పల్లె శాంతిరాజ్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. స్ఫూర్తి మానసిక దివ్యాంగులకు సోమగూడెం ప్రాంతానికి చెందిన ఆరెపల్లి డేవిడ్ సహకారంతో దుప్పట్లు అందించారు.

సుల్తానాబాద్: పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో వేడుకలు నిర్వహించారు.

రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలోని ముర్మూర్ మోడల్ (ఆదర్శ) అంగన్‌వాడీ కేంద్రంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ సెయింట్ జాన్స్ చర్చిలో క్రిస్మస్ సందేశం అందించారు.

జ్యోతినగర్: విశ్వభారతి విద్యాసంస్థల అనుబంధ నవోదయ, సెయింట్ జోసెఫ్, విశ్వభారతి హైస్కూళ్లలో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

రామగిరి: కల్వచర్ల కృష్ణవేణి పాఠశాలలో క్రిస్మస్, వైట్ కలర్‌డే వేడుకలు నిర్వహించారు.

గోదావరిఖనిటౌన్: స్థానిక కృష్ణవేణి పాఠశాల, ఆపిల్ కిడ్స్ పాఠశాలల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

హనుమాన్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ



పూజల్లో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ దంపతులు

రామగుండం: పట్టణ పరిధిలోని బైపాస్ రోడ్డు ఎదురుగా ఉన్న రామునిగుండాల కొండపై ఇటీవల వెలిసిన శ్రీసీతారామ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద మంగళవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌ఠాకూర్, ఆయన సతీమణి మనాలిఠాకూర్ ప్రత్యేక పూజలు చేశారు. కొండపై వంద అడుగుల హనుమాన్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రామునిగుండాల కొండను ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ముఖ్య ప్రతినిధులు దీటి బాలరాజు, ఆసిఫ్‌పాషా, లంబు కిషన్‌రెడ్డి, లింగమూర్తి, వొల్లాల సురేశ్‌గుప్తా, ముచ్చకుర్తి రమేశ్, కంది ఆంజనేయులు ఉన్నారు.

ప్రభుత్వ ప్లీడర్లకు సన్మానం

గోదావరిఖని: ప్రభుత్వ ప్లీడర్లుగా నియామకమైన శాంతన్‌కుమార్, సౌజన్యను రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాగూర్ సన్మానించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే సతీమణి మనాలీలిఠాకూర్, నాయకులు జవ్వాజి శ్రీనివాస్, కొప్పుల శంకర్, పెండ్యాల మహేశ్ ఉన్నారు.

లండన్ సిటీ ఎగ్జిబిషన్ ప్రారంభం

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన లండన్ సిటీ ఎగ్జిబిషన్‌ను మంగళవారం రాత్రి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తన సతీమణి మనాలిఠాకూర్‌తో కలిసి ప్రారంభించారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఎండీ.అస్లాం, మేనేజర్లు శ్రీనివాస్, అంకిత్‌గుప్తా, సాగర్ పాల్గొన్నారు.

కనుల పండువగా అయ్యప్పస్వామి మెట్లపూజ



మెట్ల పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని నీరుకుల్ల రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలశ పూజ, నవగ్రహ పూజలు, గణపతి హోమం, పలు పూజలను అర్చకులు ప్రదీప్‌కుమార్, రవీందర్ నిర్వహించారు. అనంతరం వైభవంగా మెట్లపూజ నిర్వహించారు. మెట్లపూజలో ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ దంపతులు, గురుస్వామి మాటేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నూతన పంచాయతీలుగా ఏర్పాటు కానున్న గడ్డంపల్లి, వకీల్‌పల్లి

రామగిరి: మండలంలోని సుందిళ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని అనుబంధ గ్రామం గడ్డంపల్లి (గుడురేగుల), పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వకీల్‌పల్లి త్వరలోనే నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు కాబోతున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగా అధికారులు వివరాలు సేకరించారు. గడ్డంపల్లిలో సుమారు 550 మంది, వకీల్‌పల్లిలో సుమారు 354 మంది జనాభాతో అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి కలెక్టర్‌కు అందజేశారు. కలెక్టర్ ఈ ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిసింది. మండలంలో మరో రెండు గ్రామాల ఏర్పాటుతో మండలంలో పంచాయతీల సంఖ్య 19కు చేరుకోనుంది.

కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

జ్యోతినగర్: కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించేలా ప్రభుత్వం జీవో విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.భిక్షపతి, కోశాధికారి రామాచారి డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని యూనియన్ కార్యాలయంలో అక్కపాక శంకర్ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం కార్మిక సంఘాలకు కనీస వేతనాల సలహా మండలిలో ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గీట్ల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



రామగిరి: సెంటినరికాలనీ కల్వరి సువార్త చర్చి



ఫెర్టిలైజర్‌సిటీ: గౌతమినగర్ గ్లోరియస్ మినిస్ట్రీస్ చర్చి



యైటింక్లయిన్‌కాలనీ: సీఎస్ఐ సెయింట్‌జాన్స్ చర్చి



సుల్తానాబాద్: గొల్లపల్లిలో ముస్తాబైన చర్చి

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబు

యైటింక్లయిన్‌కాలనీ/ఫెర్టిలైజర్‌సిటీ/మంథని/సుల్తానాబాద్/రామగిరి: జిల్లాలోని రామగుండం, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లోని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలకు చర్చిలను ముస్తాబు చేశారు.

సంక్షిప్త వార్తలు

• నేటి నుంచి ముత్యాల పోచమ్మ పునఃప్రతిష్ఠాపన ఉత్సవాలు

కమాన్‌పూర్: మండల కేంద్రంలో బుధవారం నుంచి గురువారం వరకు నిర్వహించే ముత్యాల పోచమ్మ పునఃప్రతిష్ఠా ఉత్సవాలను విజయవంతం చేయాలని గ్రామపెద్దలు కోరారు. కుంట కట్టపై నూతనంగా నిర్మించిన ఆలయంలో అమ్మవారిని పునఃప్రతిష్ఠించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు తరలివచ్చి ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామపెద్దలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గడప కృష్ణమూర్తి, కిషన్ రెడ్డి, జంగపెల్లి అజయ్, శ్రీనివాస్, మచ్చగిరి రాము, మల్యాల తిరుపతి, అనవేన లక్ష్మీరాజం, కుక్క చంద్రమౌళి, నగునూరి నర్సయ్య, భూంపెల్లి రాజయ్య, మొండయ్య పాల్గొన్నారు.

• బీఎస్పీ నాయకుల నిరసన

గోదావరిఖనిటౌన్: బీఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమాన పర్చిన అమిత్‌షాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మంగళవారం గోదావరిఖని పట్టణంలో బీఎస్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీగా నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం ఇచ్చారు. బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇరికిల్ల కనకయ్య, అధ్యక్షుడు జనగాం లింగయ్య, జనరల్ సెక్రటరీ మారపల్లి రవికుమార్, నాయకులు పాల్గొన్నారు.

• యువకుని నేత్రాలు సజీవం

కోల్‌సిటీ: గోదావరిఖనికి చెందిన పానగంటి సునీల్ (33) అనారోగ్య కారణాలతో సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు మంగళవారం అతని నేత్రాలను దానం చేశారు. స్థానిక పవర్‌హౌస్ కాలనీకి చెందిన సునీల్ కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. సోమవారం ఇంటి నుంచి వెళ్లిపోయిన సునీల్ పెద్దంపేట సమీపంలో రైలుపట్టాలపై శవమై కనిపించాడు. మంగళవారం కుటుంబసభ్యుల అంగీకారం మేరకు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టెక్నీషియన్ సతీశ్ ద్వారా మృతుని నేత్రాలు సేకరించారు.

• పీడీఎస్ బియ్యం పట్టివేత

జ్యోతినగర్: ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించే రెండు క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై ఎన్టీపీసీ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పెద్దపల్లి మండలంలోని బందారికుంటకు చెందిన దేవనవేని సమ్మయ్య, రావుల రాజు మంగళవారం రెండు బైక్‌లపై పీడీఎస్ బియ్యం తరలిస్తున్నారనే సమాచారంతో ఎన్టీపీసీ ఎస్సై టి.ఉదయ్‌కిరణ్ సిబ్బందితో తనిఖీ చేశారు. ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్ వద్ద ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద లభించిన రెండు క్వింటాళ్ల బియ్యంతో పాటు రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. బియ్యాన్ని పెద్దపల్లి కేంద్రంలోని ఎంఎల్‌ఎస్ పాయింట్ సిబ్బందికి అప్పగించారు.

• రాజకీయ లబ్ధి కోసమే అసత్య ఆరోపణలు

రామగిరి: పేద ప్రజల కోసం తమ భూములను త్యాగం చేసిన చరిత్ర దుద్దిళ్ల కుటుంబానిదని, రాజకీయ లబ్ధి కోసమే మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అసత్య ఆరోపణలు చేస్తున్నాడని పలిమెల భూముల యజమానులు తెలిపారు. మండలంలోని సెంటినరికాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2008 డిసెంబర్ 3న పలిమెలలో మహ్మద్ కమలోద్దీన్ దగ్గర భూములు కొని రిజిస్ట్రేషన్ జరిగిందని, తదనంతరం అప్పటి మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్తే గ్రామంలో అందరి సమక్షంలో అధికారులు విచారణ చేపట్టి భూములు తమవే అని తేల్చారని పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో భూములు, ఇళ్లు కోల్పోతే వచ్చిన పరిహారంతో భూములు కొంటే రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. చొప్పరి సదానందం, బొల్లపల్లి వెంకటస్వామి, రోడ్డ బాపన్న, బండారి సదానందం, తాటి గోపాల్, రాజేశం పాల్గొన్నారు.

• పంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె నోటీసు అందజేత

ధర్మారం: గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27, 28 తేదీల్లో టోకెన్ సమ్మె చేస్తున్నట్లు ఎంపీవో రమేశ్‌కు సీఐటీయూ జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు సీపెల్లి రవీందర్ మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు ఆకుల రాజయ్య, నాయకులు రాజేశ్వరి, గాజుల వెంకటి, నర్సయ్య, మురళి, అనసూర్య, పుష్పలత, వెంకటి పాల్గొన్నారు.

మొక్కు చెల్లింపుగా మొదటి నెల జీతం



నగదు అందజేస్తున్న మౌనిక దంపతులు

కాల్వశ్రీరాంపూర్: తనకు ప్రభుత్వ ఉద్యోగం వస్తే మొదటి నెల జీతం దేవుడికి సమర్పిస్తానని మొక్కుకుంది ఓ భక్తురాలు. మొక్కినట్టుగానే మొదటి నెల జీతం అందుకోగానే ఆలయానికి జీతం అందించింది. కాల్వశ్రీరాంపూర్ మండలం మొట్లపల్లికి చెందిన దోమటి మౌనిక గ్రూప్–4 ఫలితాలలో ప్రభుత్వ ఉదోగ్యం పొందింది. మొదటి నెల జీతం అందుకోగానే స్థానిక సీతారామలక్ష్మి గణపతి, సుబ్రమణ్యస్వామి ఆలయానికి అందజేసింది.

క్రీడలకు ప్రాధాన్యం

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తుందని జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి కొమరాజు శ్రీనివాస్ అన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉమ్మడి జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. గెలుపొందిన క్రీడాకారులకు జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్ పీడీ అంతటి శంకరయ్య బహుమతులు ప్రదానం చేశారు. పోటీల్లో పీడీ రమేశ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సునీల్, వ్యాయమ ఉపాధ్యాయులు అజయ్, అజ్జు పాల్గొన్నారు.

ఉద్యమనేత ఆకుల భూమయ్య వర్ధంతి

జూలపల్లి: తెలంగాణ ప్రజాఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం పేదల పక్షాన పోరాటం చేసిన ఉద్యమ నేత ఆకుల భూమయ్య వర్ధంతి మంగళవారం నిర్వహించారు. మండలంలోని కాచాపూర్‌లో అభిమానులు, కుటుంబ సభ్యులు భూమయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

సింగరేణి వార్తలు

కార్పొరేట్ సేఫ్టీ జీఎంకు సన్మానం



సన్మానిస్తున్న జీఎంలు

గోదావరిఖని: కార్పొరేట్ సేఫ్టీ జీఎంగా పదోన్నతి పొందిన చింతల శ్రీనివాస్–లక్ష్మి దంపతులను మంగళవారం ఘనంగా సన్మానించారు. స్థానిక ఇల్లెందు క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆర్జీ–1, 2, 3, ఏపీఏ జీఎంలు లలిత్‌కుమార్, వెంకటయ్య, సుధాకర్, సూర్యనారాయణ, తదితరులు సేఫ్టీ జీఎం దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్జీ–1 జీఎంగా ఈప్రాంతానికి చేసిన సేవలను కొనియాడారు. జీఎంలు శ్రీనివాస్‌రెడ్డి, భైద్యా, వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్‌లో ఆర్జీ–3కి బహుమతి



బహుమతి అందజేస్తున్న పర్యావరణ అధికారి రాజారెడ్డి

రామగిరి: కేంద్ర బొగ్గుమంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ అన్ని ఏరియాలవ్యాప్తంగా సెప్టెంబర్ 16 నుంచి 30 వరకు, అక్టోబర్ 2 నుంచి 31 వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్జీ–3 ఏరియా ఉత్తమ 5వ ఏరియాగా ఎంపికైంది. సోమవారం కొత్తగూడెంలో నిర్వహించిన సింగరేణి ఆవిర్భావ దినోత్సవంలో సీఅండ్‌ఎండీ బలరాం నాయక్ చేతుల మీదుగా ఆర్జీ–3 ఏరియా తరఫున ఏరియా పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, ఓసీపీ–1 పర్యావరణ అధికారి కిషన్ బహుమతి అందుకున్నారు. జీఎం కార్యాలయంలో మంగళవారం ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధకర్‌రావుకు అందజేశారు. కృషిచేసిన అధికారులకు సిబ్బందికి, అభినందనలు తెలిపారు.

పాస్టర్లకు నిత్యావసరాలు పంపిణీ



నిత్యావసరాలు అందిస్తున్న పాస్టర్లు, సంఘం పెద్దలు

మంథని: క్రిస్మస్‌ను పురస్కరించుకొని మంథని మండలంలోని పాస్టర్లకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో అనుగ్రహ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం పాస్టర్లకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. పాస్టర్ వల్లూరి ప్రభాకర్, ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సీయోను ప్రార్థన మందిరం స్థానిక పాస్టర్ దూడ మహేశ్, పాస్టర్లు బిజీమెన్, సత్కీర్తి, మార్క్, సమూయేలు, అజ్మీరా దయరాజు, రాజేశ్, సంఘం పెద్దలు ఎంకే జోసెఫ్, మంథని ప్రసాద్, చింతకుంట్ల ప్రేమ్‌కుమార్, అందె రమేశ్, ఈర్ల సదానందం, రామగిరి కుమార్ పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

రామగుండం: ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాలపై మంగళవారం అంతర్గాం మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతాదారులకు అంతర్గాం పోలీసులు అవగాహన కల్పించారు. ఇటీవల చాలామంది వివిధ రకాలుగా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి ఆర్థికంగా నష్టపోతున్న అంశాలను వివరించారు. సైబర్ నేరాలకు గురైతే ప్రభుత్వ హెల్ప్‌లైన్ నంబర్‌కు 1930కు కాల్ చేయాలని సూచించారు. అంతర్గాం ఎస్సై బోయ వెంకటస్వామి, పోలీసు సిబ్బంది, బ్యాంకు అధికారులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

ఓదెల ఎస్సారెస్పీ జేఈఈగా రవితేజ

ఓదెల: ఓదెల ఎస్సారెస్పీ కార్యాలయం జేఈఈగా రవితేజ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

నర్సరీల పరిశీలన

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న మొక్కల పెంపకం పనులతో పాటు వివిధ అభివృద్ధి పనులను మంగళవారం ఎంపీడీవో ఎంఏ.అలీం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. మండల పరిధిలోని టీటీఎస్ అంతర్గాం, గోలివాడ, బ్రాహ్మణపల్లిలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను పర్యవేక్షించారు. ఈజీఎస్ ఏపీవో రమేశ్ కార్యదర్శులు ఉన్నారు.

హామీలు అమలు చేయాలి

పెద్దపల్లిరూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ జూని యర్ కాలేజీ మైదానంలో మంగళవారం కరపత్రాలు ఆవిష్కరించారు. నాయకులు వెంకటస్వామి, సాగర్, అన్వేష్, శంకర్, రాజయ్య, మరియ, కనకలక్ష్మి, దేవమ్మ, లలిత, కొండయ్య పాల్గొన్నారు.



సాక్షి స్పందన

మంచినీటి బావులకు రక్షణ చర్యలు

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట ఊర చెరువు కట్టకిందనున్న రెండు రక్షిత మంచినీటిబావులు ప్రమాదకరంగా మారాయి. బావుల పక్కన డబుల్‌రోడ్డు నిర్మాణం కావడంతో రోడ్డుకు సమానంగా బావులు ఉన్నాయి. దీంతో రోడ్డు వెంట వెళ్లే వాహనాదారులు, చుట్టుపక్కల ఉన్న చిన్నారులకు ప్రమాదకరంగా మారింది. అధికారులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని ఈనెల 20న 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి మరుసటి రోజే స్పందించిన ఎంపీడీవో భాస్కర్‌రావు సందర్శించి రక్షణ చర్యలు చేపడతామని తెలిపారు.నీ మేరకు ఎంపీవో ఆరిఫ్, కార్యదర్శి పున్నమయ్యతో కలిసి ఎంపీడీవో మంగళవారం మంచినీటిబావులకు రక్షణగా రేకులు అమర్చి, ట్రీగార్డు జాలీలను జీవైర్‌తో కట్టించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500